వారిలో ఒకడు మిగిలినవారిని తనతో విందారగించరమ్మని బలవంత పెట్టుచున్నాడు. వారు "మా ఫలహారములైనవి. నీవేగి తీసికొని, త్వరితముగ రమ్మ"ని మొంత చెప్పినను వినక ఆ మొదటియాతడు వారిచేతులుపట్టుకొని లోనికిగొంపోవ ప్రయత్నిస్తున్నాడు. ఆసమయంలో మోహానుడచ్చటికేగి "అయ్యా, ఈదీనునికి ఒక్కకాని యిప్పింతురా?" అని చేయిచాపాడు. "పోయి కూలి పని చేసుకోరాదా? ఈరోజుల్లో ప్రతివాడికీ ఇదోవృత్తయింది" అని కసిరాడా మొదటి పెద్దమనిషి. మోహానుడికి ఒక్కమారు తలపై పిడుగుపడినంతటి బాధగలిగింది. హృదయం విచ్ఛిన్నమైపోయింది. కనుగొలకుల్లనుండి రెండశ్రుకణాలు రాలినై. అప్పటినుండి గృహోన్ముఖుడైనాడు మోహానుడు.

కొడుకుని భుజముపై వేసుకుని వీధిలో నిలబడియుంది శ్యామల. మోహానుడు దగ్గరకుచేరాడు. శ్యామల కనులవెంబడి అర్ధవికసిత పద్మములనుండి మంచుకణములు రాలినట్లుగా వేడినీటిబిందువులు జలజలరాలినై. కారణమేమని మెల్లిగా ప్రశ్నించాడు. ఉదయమునుండీ పాలులేక యేడ్చియేడ్చి వడగొట్టి శోషిల్లినాడు చంటిపిల్లవాడన్న సంగతి తెలియజేసింది శ్యామల. బాలుడిని తీసికొని తనయొడిలో పరుండబెట్టుకుని దీనాననుడై చూస్తున్నాడు మోహానుడు. అతడిహృదయాకాశంలో వెయ్యివిమానాలు పరుగెత్తినంత హోరు బయలుదేరింది. క్రమముగా సూర్యుడస్తమించాడు. చూచుచుండగా ఒక్కమారు ఆలేత కళ్లు సగం తెరచి మరల మూసుకున్నాడు పిల్లవాడు. అదేకడసారిమాతఅయింది ఆపసిపాపడికి.

కన్నకుమారుడియొక్క ఆదారుణమరణము-ఆహృదయవిదారక దృశ్యం చూచి భరింపజాలక వలవల వాపోయారు మందభాగ్యులైన ఆదంపతులు. ఆదారుణసంఘటనము వారికి మతిస్థైర్యము లేకుండచేసింది. ఆరాత్రి వారినూరార్చి యాదరించువారెవరును లేకపోయారు. మరునాడు ఉదయం ఒకదానినొకటి పెనవైచుకుని కోటిలింగాల రేవులో తేలినవి ఆపుణ్యదంపతుల పవిత్రదేహాలు.

---

# అ ను ది న మూ !

నడిమింటి గుంపాస్వామి.

"ఒసేయ్! పల్లుంబుడకనీళ్లు యిలాపట్టుకు రా!

"........................."

"ఏం! జవాబు లేదు ! తెల్లవారిందోలేదో కోపమే ! "

" ఎవరిమీద కోపం! ఎవర్నంటే ఎవరుపడతారు! ఎక్కడోనేను గనక మీచేత నానామాటలు తింటున్నాను! "

"అదిగో ప్రారంభించే! పల్లుంబుడక అడిగితే యీగందరగోళం అంతా దెందుకే! కొంపంత చెడతింటూ, మీాదు మిక్కిలి ఏమీా తినలేదంటావేమిటి! "

"ఇంత చాకిరీచేస్తే అపరాహ్ణాం తిరిగేసరికల్లా ఏదో ఎంగిలిముద్దలు ప్రాప్తిస్తున్నాయి! ఎప్పుడు ఓలాగే ఉందిలెండి! "

"ఎంత కని ఎత్తిపొడుస్తావే! తద్దూ చెంబూ నీళ్లున్నా! "

భార్య పణుగు కొంటూ చెంబూ నీళ్ళంది వ్వగా భర్త దంతధావనచేసి నూతివద్ద స్నాన సంధ్యాదులు నివర్తించుకొని వచ్చును. ఇంతలో భార్య కుంపటిమీద కాఫీకి నీళ్లుపెట్టి కూర్చొ నిరీక్షించుచుండును.

"అదేమిటే చెంబులేనా శుభ్రపర్చకుండా బాల్చీలి తుడవకుండా, మహారాజలా ఆవెధవకా ఫీనీళ్లు పెట్టుకొని కూర్చున్నావు! నీను పోనులే! నాఅచారమంతటిని కాల్చేస్తున్నావు! ఎంతడ బ్బుదండగ పెట్టినా నీపెళ్లికోసం!"

"ఆ! నకోసమే పాపం చాలా కష్టపడ్డారు! లేకపోతే దేశంలో మరెవరు లేరూ! పెళ్లాడటా నికి! ఏం ముండపిల్ల, మూడోది! సుఖమా ఏమేనా! ఇంత కాదంతనండి ఆకాఫీనీళ్లు, తాం బూలం పడకపోతే నేనుండలేను!"

"నీయిష్టం వచ్చినట్టుగా పాడుచెయ్యి సంసా రం! మొన్న కొలిపించేనో లేదో పుట్టెడుబియ్య ము అప్పుడే పురుగుకి ఒచ్చేయి! ఏమిటి చేస్తు న్నావో తెలియదు! ఖాదస్తం ముండకొడుకుని, నిన్ను పెళ్ళాడ్డమే తప్పు, నా పాలిట మృత్యుదే వతవవుతున్నావు!"

"ఎన్ని అబద్దాలు నేర్చారండి! గోరంతయు న్నది కొండంతచేస్తారు! అవెన్ని బియ్యం తెచ్చా రోనాకేం తెలుసును! వీళ్ళమ్మ కడుపు కాలా. ఎప్పుడూ నామీదే అన్ని అనుమానాలున్నూ. నారాయణ! నారాయణ! అనుకోండి మీయిష్టం వచ్చినట్టుగా! నాకేం బాధలేదు!

"నీయిష్టం ఎలాగటయేడువు! నేపోతున్నా వీధులోకి యివాళ కొద్దిగా ఆలస్యంఅవుతుంది"

"ఏం అలాశలవిచ్చారు బాబూ! ఇవాళకూ డా ముద్ద వేళకు లేదా!"

"కాదే! సదా శివరావింట సదస్యంగదే ! సంభావన్లు ఆలస్యం అవుతాయో యేమిటో!"

"సంభావనలైతేనాకేం ఇయ్యాలా ఎడవాలా! ఇంతకీ నేనుగనక మీబాధలు పడుతునా! మీ రొచ్చేటప్పుడు మరచిపోకుండా ఓసబ్బుబిళ్ల మం చిది తెండేం! ఏదోఒక కూరకూడా తెండి ఎంతకసి పచ్చళ్లు!"

"కూరమాటకేం సబ్బుకొంటే నీకుచాలును! ఇంకా ఆకంపుపౌడర్లు (Face Powder) కొన మనలేదేం!"

"అదికాదండీ! అదిపూసుకోపోతే ఆయాసం పుడుతుంది!"

"ఏడ్చావు! నేవెళ్తున్నా!"

"మరువకండేం!"

౨

"అమ్మయ్య! ఇప్పటికి శనిగ్రహం వదిలేదు! ముసలిముండాకొడుకు! పాడుకంపు వీడున్నూ!"

ఇంకా రాడేం-అతడు.

గీ॥ మోహనాకార! నీముద్దు-మోమజూచి
ఎన్ని నాళ్ళాయెనోగదా!-విన్నదనము
నాకుమోమందుదోచెను-నమ్మ నమ్మ
అకట! భరియింపజాలను-అరనిముషము
విరహతాపము, మన్మథ-వీరుడిపుడు
వాడికోలలనేసెను-వరుసగాను
త్వరగరక్షింపుమయ్యయో! కరుణహృదయ!
అక్కునజేర్చి చెక్కిలి-నొక్కుచక్క
... ... ... ... ... ... ... ... ...
రాత్రియంతయు మేల్కొని-రయమువీర
వివిధశృంగారములతోడ-వెలసి నీదు
యాగమంబున కెంతేని-యాశపడితి
ద్వారబంధంబుకడ పరి-తాపపడుచు.
రెండుయామాలు గడచెను-ఖండితముగ
దేహమంతయు నుడుకెత్తె-దీననైతి

తుదకు పాన్పును జేరితి-నిదుర రాదు
కనగరాదాయె నీమోము-కలనునైన
కనికరంబిసుమంతైన-గలుగ లేద!
పంతమేలను నాతోడ-ప్రాణకాంత
చిన్నవోయితినయ్య ప్ర-సన్నుడవయి
రమ్ము కౌగిలిజేర్పుము-రమ్ము ప్రియుడ!!
..............................!!!

"అయితే శచీ (ఆమెపేరు) యివాళ వీడు వచ్చేసరికి ఆలస్యం అవుతుందన్నమాటేనా!"

"సంభావనకి పోయాడులే! మనయిద్దరం యివాళ సుఖంగా ఉండొచ్చు! మీరు కాఫీ తీసుకున్నారా!"

"తీసుకున్నానులే!"

"పోనీలెద్దురూ! ఎప్పుడూ అలాగే అంటారు! ఇంతకీనా చేత్తో తయారైంది త్రాగరుకాబోలు!"

"శచీ! నువ్వలాఅంటే ఎలాగు చెప్పు! నీకోసమే కదా యింతవరకూ గోడవెనక్కాలే నక్కి అతను పోయాక వచ్చింది! తీసుకోపోతే కోపం! కొద్దిగాయియ్యి!"

(గ్లాసులోపోసి) "ఇదండీ" అని అందించగా నాతడందుకొని యామెకరపల్లవమును ముద్దిడి "అమృతంలాఉంది కాఫీ" అంటూ ఖాళీచేసి, సిగరెట్టువెలిగించెను.

"మీదయ నామీదఉండబట్టే నాకొరకు ఎన్నిపాట్లైనా పడుతునారు! ముసలివాడనుమానం పడుతూన్నట్టుంది! కాని నాముందరా! మీరు మాత్రం రోజూ రాకతప్పకసుమండీ! లేకపోతే నాప్రాణం నిలవదు!"

"వెర్రిదానా! నిన్నువదలి నేనుండగలనా! ఇప్పటికే పది అయ్యింది" అనుచు నామెనక్కున జేర్చి అధరసుధారసమును ముదమార పానము చేయును!..............................



3

"ఇంకా వంటకాలేదేమిటే! అప్పుడే పన్నెండయింది! గుర్రిల్లు తూలిపోతున్నాయి!"

ఏదండీ! ఇంట్లోచాకిరీ అల్లాచేసుకొని, నీళ్లు తోడుకొని, బట్టలుతుక్కొఆరవేసేసా! కూర్చున్నానా!"

"అయితే! ఏం అలాఉంది మొగం కందగడ్డలా!

"మరి బ్రహ్మరాక్షసి చాకిరేకదూ! దీన్నుంచి ఏమైనాఅవుతాయి! అయితేనేచెప్పింది తెచ్చారా!

"అయ్యో! తేవకపో తేవల్లా!" అని నబ్బు వగైరా యిచ్చును.

(పయ్యెదసవరించుకొని, నవ్వుచు) "నామీద చాలాప్రేమఉంది మీకు! మరివేగంలెండీ అన్నం ఉడికింది!"

స్నానంచేసివస్తా! దేవతార్చన రేపుచెయ్యొచ్చు! ఆకలిగాఉంది! వడ్డించేయి!"

"ఎంతైనా వయసు మీరిపోయిందా! ఇంకా యీఆచారాలేమిటి! వేగంలెండి పాపం! ఎం

తలకలిగాఉందో" (ఏమి అభిమానము!)... ...

... ... ... ... ... ... ... ... ... ... ... ...

౪

(రాత్రి! గదిలోనొకపక్క సిగరెట్టుముక్క చూచి) "ఇదేమిటే భ్రష్టముండా! ఈసిగరెట్టు ముక్క యిక్కడికెలావచ్చింది! నాపరువు తీసేస్తున్నావు!"

"అదేమో యెవరికితెలుసును! ఇంతవరకూ గది యేమూలఉందో నాకు తెలియదు! అది కటికి కర్రిముక్కో యేమిటో! ఎప్పుడూ ముసలివాళ్లకి మేముదొరికితే (యేడుస్తూ) యేవో అనుమానాలేగదా! వాళ్లెంతమంచివారైనా! ఛీ! వీరిమొగం చూడకూడదు!"

"అబ్బే! యేకోలంటే అంతకోపమెందుకే!"

... ... ... ... ... ... ... ... ... ... ... ...

"ఏయ్! ఏయ్! లేవే! (అని తట్టును)"

"అబ్బా! యింతరాత్రివేళ యెందుకండీ లేపుతారు!"

"ఒక్కమారు లేవకూడదా! మరి—"

"ఏమిటీ! రామాలేదూ కృష్ణాలేదు! మళ్లా నాకు బుద్ధిచెప్తారు!"

"ఎందుకే అంతకోపం!"

"ఓహో! ఏంబాగుంది! పడుకోండి! పడుకోండి ఎవరైనా వింటే నవ్వుతారు!"

ఏరోజుకారోజే అలాఅంటావు" (అని మంచం మీదకు పోవును) ... ... ... ... ... ...

అనుదినమూ యింతేనా !

---

# ఈ తప్పెవరిది:

పి. సత్యనారాయణ పట్నాయక్.

౧

ఆంధ్రి సోదర సోదరీమణులారా! మన దేశమందు కొంతమంది తమబాలికలను తీసివరుసకీ యక ధనమనే మహాపిశాచమునకు లోబడి ఏ, అరవదేండ్లనుండి రేపో, మాపో, పోయే ముసలి పీనుగ కిచ్చి పెండిండ్లు చేయుచున్నారు. అందు మూలముననే మన దేశంలో కొంతమంది వ్యభిచారిణు లగుటకు ముఖ్యకారణము.

ఇట్టివారిలో చేరిన మన మధుసూధనరావు గారొకరిని చెప్పవచ్చును. మధుసూధనరావు గారు, ఓవెూస్తరు స్థితిపరుడు ఇతనికిద్దరు ఆడ పిల్లలు గలరు పెద్దకుమార్తె పేరు లలితాంబ రెండ వోట్టుది సావిత్రి. రావుగారింటిలో అతని మేనల్లుడగు, కృష్ణారావు B. A. చదువుచున్నాడు. చాలాబుద్ధిమంతుడు. అందమునకు మన్మథునివంటివాడు. చిన్నప్పటినుంచి కృష్ణారావు లలితకు ప్రైవేటుగా ఇంగ్లీషుచెప్పి తాను చదువుచున్న కాలేజీలో జాయిన్ చేసాడు ఫస్టుఫారంలో. యిద్దరు శశిరేఖాభిమన్యులవలె ప్రేమతో ఉంటున్నారు. ఆసంవత్సరము కృష్ణారావు B· A· ప్యాసు అయినాడు. ఉద్యోగం కొరకు ట్రై చేస్తున్నాడు కృష్ణారావు

ఈవిధంగా గడిచాయి మూడుసంవత్సరాలు లలిత మూడవఫారం ప్యాసు అయినది. రావు